మీ వార్ మాకు పంపండి: 92949 92992

19.06.2024 | కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, సిరిసిల్ల

సంపుటి: 01 సంచిక: 67

TELANGANA CAPITAL EVENING EDITION

# తెలంగాణ క్యాపిటల్

నిజం.. నిజాయితీ.. నిబద్ధత

TELANGANA CAPITAL NEWS

సాయంకాల పత్రిక ▶ www.telanganacapitalnews.com

పేజీలు: 06

# కరీంనగర్ గడ్డకు..
# ప్రణమిల్లి







- సెల్యూట్ తెలంగాణ.. సెల్యూట్ కరీంనగర్..
- కేంద్ర మంత్రి హోదాలో తొలిసారి అడుగుపెట్టిన బండి సంజయ్
- కరీంనగర్ గడ్డకు ప్రణమిల్లి పాదాభివందనం చేసిన సంజయ్
- అడుగడుగునా భారీ స్వాగతం పలికిన బీజేపీ శ్రేణులు

1

(తెలంగాణ క్యాపిటల్ బ్యూరో/బెజ్జంకి, కరీంనగర్)

కేంద్ర మంత్రి హోదాలో తొలిసారి కరీంనగర్ గడ్డ మీదకు చేరుకున్న బండి సంజయ్ కుమార్.. కరీంనగర్ ప్రణమిల్లి పాదాభివందనం చేశారు. కరీంనగర్ గడ్డకు పాదాభివందనం చేయడం ద్వారా తనను ఎంపీగా గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. జై బీజేపీ... జైజై నరేంద్ర మోదీ.. భారతమాతాకీ జై అంటూ సంజయ్ నినదించారు. ప్రణమిల్లి సాష్టాంగ నమస్కారం చేయడంతో కరీంనగర్ ప్రజలు ఫిదా అయ్యారు. అంతకుముందు ఉమ్మడి కరీంనగర్ జిల్లా సరిహద్దు ప్రాంతం శనిగరం చేరుకున్న బండి సంజయ్‌కు అపూర్వ స్వాగతం పలికారు. కేంద్ర మంత్రి హోదాలో తొలిసారి కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో అడుగుపెట్టిన బండి సంజయ్ కు బాణాసంచా పేల్చి బీజేపీ కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. భారీ ఎత్తున తరలివచ్చిన నాయకులు, కార్యకర్తల రాకతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. ప్రభలను ఏర్పాటు చేసి వినూత్న రీతిలో ఘన స్వాగతం పలికారు. మీడియా వాహనం ఎక్కి బీజేపీ కార్యకర్తలకు, అభిమానులకు సంజయ్ అభివాదం చేశారు. బెజ్జంకి మండలంలోని రేగులపల్లి గ్రామ శివారులో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌కు పలువురు బిజెపి శ్రేణులు ఘనంగా స్వాగతం పలికాయి. రేగులపల్లి స్టేజీ సమీపానికి బండి సంజయ్ చేరుకోగానే, పలువురు బిజెపి నేతలు పూలమాలలు, శాలువాలు ఇవ్వడానికి పోటీపడ్డారు. ఈ సందర్భంగా భారీ ఎత్తున పోలీసులు కేంద్ర బలగాలు, గట్టి బందోబస్తును నిర్వహించారు. బండి సంజయ్ అభివాదం చేస్తూ ముందుకు సాగారు.

2

# ప్రై'వేటు' పాఠశాలల ఫీజుల మోత

- దొరికిన కాడికి దండుకుంటున్న వైనం
- ప్రభుత్వ నియమ నిబంధనలు బేఖాతర్
- కట్టడి చేయాల్సిన అధికారులే కళ్ళకు గంతలు కట్టుకున్నారు
- అధికారుల తీరుతో కుటుంబాలకు ఫీజుల భారం
- ఎంఈఓ స్పందించాలన్న తల్లిదండ్రులు



(తెలంగాణ క్యాపిటల్ న్యూస్, రామడుగు)

3

ఆకర్షణీయమైన పేర్లు, కలర్ఫుల్ ప్రచారాల హోరు... పాఠశాలల తోక పేర్లు తగిలించుకున్న వాటిని నమ్మి ఆ పాఠశాలలో పిల్లలకు అడ్మిషన్ తీసుకున్నామంటే అంతే సంగతులు చావు కబురు చల్లగా చెబుతున్నట్లు ఫీజుల వివరాల లిస్టు తల్లిదండ్రుల ముందు పెట్టి ముక్కు పిండి మరి వసూలు చేస్తున్న రామడుగు మండల ప్రైవేటు పాఠశాలలపై విద్యాధికారులు కళ్ళకు గంతలు కట్టినట్లు వ్యవహరిస్తున్నారని తల్లిదండ్రులు గగ్గోలు పెడుతున్నారు. ప్రైవేటు పాఠశాలల విద్య వ్యాపారంగా మారిన రామడుగు మండలంలో ఎంఈఓ ఉన్నట్లా లేనట్లా అని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.





# కరీంనగర్ గడ్డకు ప్రణమిల్లి..

**(తెలంగాణ క్యాపిటల్ బ్యూరో/బెజ్జంకి, కరీంనగర్)**

కేంద్ర మంత్రి హోదాలో తొలిసారి కరీంనగర్ గడ్డ మీదకు చేరుకున్న బండి సంజయ్ కుమార్.. కరీంనగర్ ప్రణమిల్లి పాదాభివందనం చేశారు. కరీంనగర్ గడ్డకు పాదాభివందనం చేయడం ద్వారా తనను ఎంపీగా గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. జై బీజేపీ... జైజై నరేంద్ర మోదీ.. భారతమాతాకీ జై అంటూ సంజయ్ నినదించారు. ప్రణమిల్లి సాష్టాంగ నమస్కారం చేయడంతో కరీంనగర్ ప్రజలు ఫిదా అయ్యారు. అంతకుముందు ఉమ్మడి కరీంనగర్ జిల్లా సరిహద్దు ప్రాంతం శనిగరం చేరుకున్న బండి సంజయ్‌కు అపూర్వ స్వాగతం పలికారు. కేంద్ర మంత్రి హోదాలో తొలిసారి కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో అడుగుపెట్టిన బండి సంజయ్ కు బాణాసంచా పేల్చి బీజేపీ కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. భారీ ఎత్తున తరలివచ్చిన నాయకులు, కార్యకర్తల రాకతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. ప్రభలను ఏర్పాటు చేసి వినూత్న రీతిలో ఘన స్వాగతం పలికారు. మీడియా వాహనం ఎక్కి బీజేపీ కార్యకర్తలకు, అభిమానులకు సంజయ్ అభివాదం చేశారు. బెజ్జంకి మండలంలోని రేగులపల్లి గ్రామ శివారులో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌కు పలువురు బిజెపి శ్రేణులు ఘనంగా స్వాగతం పలికాయి. రేగులపల్లి స్టేజీ సమీపానికి బండి సంజయ్ చేరుకోగానే, పలువురు బిజెపి నేతలు పూలమాలలు, శాలువాలు ఇవ్వడానికి పోటీపడ్డారు. ఈ సందర్భంగా భారీ ఎత్తున పోలీసులు కేంద్ర బలగాలు, గట్టి బందోబస్తును నిర్వహించారు. బండి సంజయ్ అభివాదం చేస్తూ ముందుకు సాగారు. అంతకుముందు ఆయనకు ప్రత్యేక వాహనంపై, ఏర్పాటు చేసిన భారీ గజమాలను బిజెపి నేతలు వేయడం జరిగింది.

## ప్రజలకు కృతజ్ఞతలు..

ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ తనను భారీ మెజారిటీతో గెలిపించిన ప్రజలందరికీ ముందుగా కృతజ్ఞతలు తెలిపారు. తాను భారీ బందోబస్తుతో రావడం కొంత ఇబ్బంది కలిగినా, అది తప్పదని, అందరూ సహకరించాలని, తనను అర్థం చేసుకోవాలని కోరుకున్నారు. మోడీ నాయకత్వం వర్ధిల్లాలని, జైశ్రీరామ్ అంటూ నినాదాలను చేశారు. వేదికపై నుండి పలువురుని చూస్తూ పలకరించటం అందరిని ఆకట్టుకుంది. పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు, అభిమానులు తరలిలావడం తనకు సంతోషాన్ని కలిగించిందని, అందరికీ పేరుపేరునా కృషి తెలుపుతున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో బెజ్జంకి, కోహెడ ,ఇల్లంతకుంట ,గన్నేరువరం, హుస్నాబాద్, కరీంనగర్, తిమ్మాపూర్ మండలాల నుండి పలువురు బిజెపి శ్రేణులు హాజరు అయినారు . వీరిలో బెజ్జంకి కోహెడ గన్నేరువరం మండలాల అధ్యక్షులు కొలిపాక రాజు, ఖమ్మం వెంకటేశం నగునూరి శంకర్ తో పాటుగా కరివేద మహిపాల్ రెడ్డి, బిజెపి అధికార ప్రతినిధి రాణి రుద్రమ, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, కరీంనగర్ జిల్లా బిజెపి అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, బాస సత్యనారాయణ , గంద్ర నలిని, బండి పెల్లి సునీత , భామండ్ల జ్యోతి సంఘ రవి , బుర్ర మల్లేశం గౌడ్ , బోనగం నరేష్ , సంగ ఎల్లం తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ చౌరస్తాలో..

కరీంనగర్ బైపాస్ సమీపంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో ఘన స్వాగతం పలికేందుకు కరీంనగర్ నియోజకవర్గ కార్యకర్తలు తరలివచ్చారు. సిద్దిపేట జిల్లా శనిగరం వద్ద వినూత్న రీతిలో బీజేపీ ఎస్సీ మోర్చా కార్యదర్శి ఎస్.కుమార్ స్వాగతం పలికారు. తనదైన శైలిలో కర్రసాము చేశారు. బండి సంజయ్‌తో సెల్ఫీలు దిగేందుకు కార్యకర్తలు పోటీపడ్డారు. కాన్వాయ్ దిగి ప్రచార రథం ఎక్కి బీజేపీ కార్యకర్తలు, ప్రజలకు అభివాదం చేశారు. కరీంనగర్ గెస్ట్ హౌజ్‌కు విచ్చేసిన సంజయ్‌కి.. కలెక్టర్, పోలీసు ఉన్నతాధికారులు స్వాగతం పలికారు. పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. బుల్డోజర్‌తో అపూర్వ స్వాగతం పలికారు. గీతాభవన్ చౌరస్తాకు చేరుకున్న బండి సంజయ్ కు అపూర్వ స్వాగతం పలికారు. అనంతరం కరీంనగర్ మహాశక్తి ఆలయానికి చేరుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.








# ప్రై'వేటు' పాఠశాలల ఫీజుల మోత

- దొరికిన కాడికి దండుకుంటున్న వైనం
- ప్రభుత్వ నియమ నిబంధనలు బేఖాతర్
- కట్టడి చేయాల్సిన అధికారులే కళ్ళకు గంతలు కట్టుకున్నారు
- అధికారుల తీరుతో కుటుంబాలకు ఫీజుల భారం
- ఎంఈఓ స్పందించాలన్న తల్లిదండ్రులు




**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, రామడుగు:** ఆకర్షణీయమైన పేర్లు, కలర్ఫుల్ ప్రచారాల హోరు... పాఠశాలల తోక పేర్లు తగిలించుకున్న వాటిని నమ్మి ఆ పాఠశాలలో పిల్లలకు అడ్మిషన్ తీసుకున్నామంటే అంతే సంగతులు చావు కబురు చల్లగా చెబుతున్నట్లు ఫీజుల వివరాల లిస్టు తల్లిదండ్రుల ముందు పెట్టి ముక్కు పిండి మరి వసూలు చేస్తున్న రామడుగు మండల ప్రైవేటు పాఠశాలలపై విద్యాధికారులు కళ్ళకు గంతలు కట్టినట్లు వ్యవహరిస్తున్నారని తల్లిదండ్రులు గగ్గోలు పెడుతున్నారు. ప్రైవేటు పాఠశాలల విద్య వ్యాపారంగా మారిన రామడుగు మండలంలో ఎంఈఓ ఉన్నట్లా లేనట్లా అని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రభుత్వ నిబంధనలు ఎక్కడ..?

వాస్తవానికి పాఠశాలలు ప్రభుత్వ నిబంధనల ప్రకారం నడపాల్సి ఉంటుంది. కానీ మండలంలో ఉన్న ప్రైవేటు పాఠశాలలు అధికారులతో చేతులు కలిపి నిబంధనలకు విరుద్ధంగా తోక పేర్లు తగిలించుకొని అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు లేకపోవడం, పరిమితి మించి క్లాసుల్లో విద్యార్థులను కూర్చోబెట్టడం, పాఠశాలల్లో విద్యార్థుల స్కూల్ యూనిఫార్మ్స్, పాఠ్యపుస్తకాలు అమ్మడం, అంతేకాకుండా పరిమితి మించి పాఠశాల బస్సుల్లో విద్యార్థులను కూర్చోబెట్టి వారి జీవితాలతో చెలగాటం ఆడడం వంటివి చేస్తున్నారని ఆరోపణలు గుప్పుమంటున్నాయి. యూకేజీ పిల్లవాడికే పుస్తకాలతో కలిపి 15 వేల నుండి ప్రారంభించి ఇస్తాను సార రీతిలో వసూలు చేస్తున్నారని కళ్ళనుండి నీళ్లు తెచ్చుకుంటున్నారు. వాళ్లు చూపించే ఫీజుల వివరాలు చూస్తుంటే అప్పులు చేయాల్సి వస్తుందని వాపోతున్నారు. అంతేకాకుండా విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే మండలంలో ఓ కార్పొరేట్ పాఠశాల టాలెంట్ టెస్టుల పేరుతో విద్యార్థుల అడ్మిషన్లు చేపడుతుందని తెలుపుతున్నారు.మండలంలో విద్యాశాఖ తీరుతో మధ్యతరగతి కుటుంబానికి అధిక భారమే తప్ప మరి ఏది లేదని అసానం వ్యక్తం చేస్తున్నారు.

## ఎంఈఓ స్పందించాల్సిందే..

విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే ఎంఈఓ అన్ని ప్రైవేట్ పాఠశాలల యజమానులతో సమావేశం ఏర్పాటు చేసి ఫీజుల నియంత్రణ విషయంలో కట్టుదిడ్డమైన చర్యలు తీసుకుంటే మధ్యతరగతి కుటుంబాలకు ఇలాంటి బాధలు తప్పవని, కేవలం పత్రిక ప్రకటనలో ప్రైవేటు పాఠశాలలు ఇటువంటి తోక పేర్లు తగిలించి తల్లిదండ్రులను ప్రలోభ పెట్టకూడదని పత్రిక ప్రకటన ఇచ్చి సద్ది పెట్టుకున్నారే తప్ప పాఠశాలలలో ఉన్న వసతులపై, నియమ నిబంధనలపై ఆయా పాఠశాలలకు వెళ్లి తనిఖీలు చేపట్టిన దాఖలాలు లేవన్నారు. మండలంలో ప్రైవేట్ పాఠశాల యజమానులతో ఫీజుల విషయంలో మండల విద్యాధికారి నుండి ఎటువంటి స్పందన లేకుంటే కలెక్టర్కు ఫిర్యాదు చేస్తామని తల్లిదండ్రులు హెచ్చరించారు.

## ప్రారంభంలోనే విద్యార్థులకు చుక్కలు..

విద్యా సంవత్సరం ప్రారంభం కావడంతో పాఠశాలలో పరిమితి నుంచి విద్యార్థులను కూర్చోబెట్టి విద్యార్థులకు చుక్కలు చూపెడుతున్న వైనం పాఠశాలలను కనిపిస్తున్నట్లు పలువురు తెలుపుతున్నారు. అలాగే ఫీజులు క్లియర్ చేస్తేనే పాఠాలు చెబుతామని ఓ పాఠశాల యాజమాన్యం విద్యార్థులను క్లాసులలో నిలబెట్టడం తీరుపై తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.క్లియర్ క్లియర్ చేస్తేనే పుస్తకాలు పాఠాలు చెబుతామని, మీరు ఎవరైనా నాకు అనవసరం అని ఆ పాఠశాల ప్రిన్సిపల్ హుకుం జారీ చేయడం గ్రామస్తులను విస్మయానికి గురిచేస్తుంది. పాఠశాలలో కనీస వసతులు ఉన్నాయా....? లేవా...? అని తనిఖీ విషయమై మండల విద్యాధికారి వేణు కుమార్ ను సంప్రదించగా ఇప్పటివరకైతే ఎటువంటి తనిఖీలు చేయలేదని చెప్పడం పలు అనుమానాలకు దారి తీస్తుంది. అలాగే ఫీజులు చెల్లిస్తేనే పాఠాలు చెబుతాం లేకుంటే చెప్పం అనే విషయం కూడా అడగగా ఆ విషయం మా దృష్టికి రాలేదు అని దాటవేశారు. విద్యాధికారి సమాధాన తీరుతో మధ్యతరగతి కుటుంబాలకు ఫీజుల భారం తప్పవని కనిపిస్తుంది. రామడుగు మండలంలో ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు అక్రమ ఫీజుల విషయంలో విద్యాధికారిపై, పాఠశాలలపై కొందరు తల్లిదండ్రులు కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తున్నట్లు తెలుస్తోంది.



## సీసీ కెమెరాలను ప్రారంభించిన విప్

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, వేములవాడ:** వేములవాడ పట్టణంలోని పట్టణ పోలీస్ స్టేషన్లో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమరాలను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ గారితో కలసి ప్రభుత్వ విప్, వేములవాడ శాసనభ్యులు ఆది శ్రీనివాస్ ప్రారంభించారు.




## ఆవునూర్ పాఠశాలలో 'ప్లాంట్ ఫర్ మదర్'

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, ముస్తాబాద్:** ముస్తాబాద్ మండలం అవునూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎకో క్లబ్ ఫర్ మిషన్ లైఫ్ అనే థీమ్ లో భాగంగా 'ప్లాంట్ ఫర్ మదర్' కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు వాళ్ళ అమ్మ పేరు మీద మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకై నడుంబిగించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మద్దికుంట లక్ష్మణ్ విద్యార్థులను కోరారు అదేవిధంగా రెడ్యూస్ రీసైకిల్ రియూస్ అనే అంశంపై డ్రాయింగ్ పోటీని నిర్వహించారు. గ్రామంలోని వందల సంవత్సరాలుగా ఉన్నటువంటి చెట్టు చెప్పినట్టుగా 'an essay through the eyes of a tree' అనే వ్యాసరచన పోటీని కూడా నిర్వహించారు.ఈ పోటీల ద్వారా విద్యార్థులు పర్యావరణ పరిరక్షణలో తమ యొక్క పాత్రని అర్థం చేసుకున్నారు. 100 మంది విద్యార్థులు పై మూడు రకాల పోటీలలో పాల్గొన్నారు. ఉపాధ్యాయ బృందం శారద, లక్ష్మీనారాయణ, గణేష్, విశ్వనాథ్, సువర్ణ, పద్మలత, మనోహర్, దీప్తి,కవిత, ఉమా, పీఈటీ సురేష్ పాల్గొన్నారు.



## వేములవాడలో రాహుల్ జన్మదిన వేడుకలు

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, వేములవాడ:** వేములవాడ పట్టణంలోని రాజన్న ఆలయం ముందు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యేఆది శ్రీనివాస్ హాజరై కేక్ కట్ చేసి రాహుల్ గాంధీకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజన్న ఆశీస్సులతో పాటు ప్రజల ఆశీర్వాదంతో మరింత ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

### ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, తంగళ్లపల్లి:** తంగళ్లపల్లి మండల కేంద్రంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు, అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. ఈ జన్మదిన వేడుకల్లో మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్, పట్టణ అధ్యక్షుడు నేరెళ్ల నర్సింగం గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి లింగాల భూపతి, జిల్లా కార్యదర్శి సత్తు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి మునిగల రాజు, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు చుక్క శేఖర్, మహిళ అధ్యక్షురాలు ధర్మారెడ్డి హారిక రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు పెద్దూరు తిరుపతి, మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# సమాచారం లేకుండా రివ్యూ ఏంటి..?

## మేయర్ సునీల్ రావు

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కరీంనగర్:** కరీంనగర్ జిల్లాకు సంబంధం లేని మంత్రి పొన్నం ప్రభాకర్ నగరపాలక సంస్థ సమీక్ష సమావేశం నిర్వహించడం విడ్డూరమని, ఎక్స్ అఫియో మెంబర్లై స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ, మేయర్ కు సమాచారం లేకుండ రివ్యూ మీటింగ్ పెట్టడం ఎంత వరకు సమంజసం అని మేయర్ సునీల్ రావు ప్రశ్నించారు. జిల్లా కలెక్టరెట్ కార్యాలయంలో సమీక్ష చేయడంపై అధికారులకైనా ఆలోచన ఉండాలన్నారు. కుటుంబంతోసహా ఓటు హక్కును హుస్నాబాద్‌కు మార్చుకున్న వ్యక్తి పొన్నం ప్రభాకర్ అని, కరీంనగర్ నగర ప్రజలు మూడు సార్లు విస్మరిస్తే హుస్నాబాద్ కు వెళ్ళాడని అన్నారు. కరీంనగర్ జిల్లాకు సంబంధం లేని వ్యక్తి ఇక్కడ రివ్యూ మీటింగ్ లు పెట్టాడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. జిల్లా ఇంచార్జ్ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డిని కాదని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్ష చేయడం దేనికి సంకేతమని పేర్కొన్నారు. ఇంచార్జ్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని మార్చారా... చెప్పాలని డిమాండ్ చేశారు. 'ఎంపిగా పనిచేసిన కాలంలో కరీంనగర్ నగరపాలక సంస్థకు ఏం నిధులు తెచ్చాడో చెప్పాలి. ఇక్కడ డిపాజిట్ కోల్పోయిన పొన్నం కరీంనగర్ ప్రజల పై కక్ష కసి పెంచుకున్నారు. మిమ్మల్ని కరీంనగర్ ప్రజలు దూరం పెడితే హుస్నాబాద్ ప్రజలు ఆదరించారు అక్కడి ప్రజల గురించి, ఆ ప్రాంత అభివృద్ధి గురించి ఆలోచించు. నగరపాలక సంస్థ కు కేంద్రం, రాష్ట్రం నుండి చాలా అవార్డులు వచ్చాయి అవే అభివృద్ధి కి నిదర్శనం. నగరపాలక సంస్థ 4 కోట్ల నగదు బహుమతి రావడం అధి మా పాలకవర్గం ఘనత గొప్ప విజయం. నగరంలో జరిగిన అభివృద్ధి ఏంటో మీ కళ్ళకు కనబడటం లేదా....? మీ ఇంటి చుట్టు ప్రక్కల రోడ్లను చూడండి అభివృద్ధి ఎంటో కనిపిస్తుంది. ఎంపీగా ఒక్క రోజు కూడ నగర ప్రజల త్రాగు నీటి గురించి



ఏనాడు ఆలోచన చేయలే. మీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మానేరు డ్యాం నీళ్ళన్ని ఖాళీ చేసి ప్రజల గొంతు ఎండబెతున్నారు. సీఎం హామీ నిధుల పట్ల అసలు మీకు అవగాహన ఉందా.? 37 కోట్లు దాచుకున్నారని' అని ఆరోపణలు చేశారు. 'ఉన్నతాధికారుల అనుమతులు లేకుండ ఏ అభివృద్ధి పని జరగదు.. అన్ని వారు అనుమతులు ఇస్తేనే జరుగుతాయి. ఒక బాధ్యత గల మంత్రిగా ఆ మాత్రం సమాచారం తెలుసుకొకుంటే ఎలా..? అధికారులను బయపెట్టే మనస్థత్వం మార్చుకో. పొన్నం కు స్మార్ట్ సిటీ అంటే తెలియక పోవడం చాలా దురదృష్టం. అంచానాలు పెంచారు... అవినీతి చేశారు అని ఆరోపణలు చేయడం మానుకో. మీ ఆరు నెలల మంత్రి పదవిలోనే అనేక ఆరోపణలు వస్తున్నాయి. నగరపాలక సంస్థ అభివృద్ధి పనుల మీద విచారణ జరగాలని అన్నారు... మీ అవినీతి ఆరోపణల పైన కూడ ప్రభుత్వం విచారణ చేయాలి. మా పాలకవర్గం లో జరిగిన అభివృద్ధి పనుల విషయంలో మేము ఎలాంటి విచారణకైనా సిద్దం. మీ అవినీతి ఆరోపణల పై మీరు సిద్దమా..?' అని సవాల్ విసిరారు. కేంద్ర మంత్రి హోదాలో నగరపాలక సంస్థ అభివృద్ధికి ఇంకా నిధులు తేవాలని బండి సంజయ్ ని కోరారు.

# అవినీతిపై విచారణ జరుపుతామంటే అంత ఉలికిపాటు ఎందుకు



### రాష్ట్ర మంత్రులకు పరిధులు నిర్ణయించడానికి మీరెవరు

### మేయర్ సునీల్ రావు ఆరోపణలను ఖండించిన కోమటిరెడ్డి

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కరీంనగర్:** బల్దియాలో గత అయిదు సంవత్సరాలుగా జరుగుతున్న అవినీతి పై ఎన్నో సార్లు నగర కాంగ్రెస్ పక్షాన ప్రశ్నించడం జరిగిందని సాక్షాధారాలతో నిరూపించడం జరిగిందని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆ అవినీతి పై విచారణకు ఆదేశిస్తే మేయర్ సునీల్ రావు పరిస్థితి దొంగ దొంగా అంటే భుజాలు తరుము కున్నట్టు ఉందని సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంత్రులకు పరిధులు నిర్ణయించే స్థాయి మేయర్ సునీల్ రావుకు లేదని నరేందర్ రెడ్డి అన్నారు.బాధ్యతగల పదవిలో ఉన్న సునీల్ రావు మంత్రి విచారణకు ఆదేశించిన వాటికి సహకరరించి చిత్తశుద్ధి నిరూపించుకోవాలని అన్నారు.అప్పటి ఎంపి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పై అభివృద్ధికి సహకరిస్తలేదని ఎన్నోసార్లు ఆరోపణలు చేసిన సునీల్ రావు బండి సంజయ్ కుమార్ కేంద్ర మంత్రి కాగానే అభివృద్ధిలో బండి సంజయ్ కుమార్ పాత్ర ఉందని చెప్పడం విడ్డూరంగా ఉందని ఏఎండకు ఆ గొడుగు పట్టడం సునీల్ రావు నైజం అని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ విలేఖరుల సమావేశంలో మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షుడు తాజోద్దిన్,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కొరివి అరుణ్ కుమార్,ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు శ్రవణ్ నాయక్,సయ్యద్ ఖమ్రొద్దిన్,కొట్టే ప్రభాకర్,అస్తపురం రమేష్,బషీర్,మహమ్మద్ భారీ,ఇమ్రాన్,భరత్ తదితరులు పాల్గొన్నారు.



## ఎల్లమ్మ తల్లికి జడ్పీ చైర్ పర్సన్ పూజలు

**తెలంగాణ కాపిటల్ న్యూస్, ఇల్లంతకుంట:** కందికట్కూర్ రేణుకా ఎల్లమ్మ జాతరలో పాల్గొని ఎల్లమ్మ తల్లికి జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి, వైస్ చైర్మన్ సిద్ధం వేణు ప్రత్యేక పూజలు చేశారు. వారి వెంట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వేణు రావు, నాయకులు, తదితరులు ఉన్నారు.



## విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, దుస్తులు పంపిణీ

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, ఇల్లంతకుంట:** ప్రాథమిక పాఠశాల వంతడుపుల గ్రామానికి చెందిన విద్యార్థులకు సమరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు బుధవారం ఇల్లంతకుంట మండల వైస్ ఎంపీపీ శ్రీనాథ్ గౌడ్ పంపిణీ చేశారు. అనంతరం అయిన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందని, ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలలోనే విద్యను అభ్యసించేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు S. జలంధర్ రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ జ్యోతి, గ్రామపంచాయతీ సెక్రటరీ అరుణ, ఉపాధ్యాయులు స్వప్న రాణి, కారోబారి శ్రీనివాస్, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## కోహెడలో నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కోహెడ:** ఈరోజు కాంగ్రెస్ అగ్ర నాయకులు, ఎంపీ రాహుల్ గాంధీ గారి పుట్టిన రోజు సందర్భంగా కోహెడ మండల కేంద్రములోని అంబేద్కర్ విగ్రహం వద్ద మండల కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో నాయకులు,అభిమానులు పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.రాబోయే కాలంలో భారత దేశ ప్రజలకి సేవ చేయడానికి ప్రధాన మంత్రి పదవి చేపట్టాలని వారు ఆకాంక్షించారు.గత 10 ఏళ్లుగా ఆటుపోట్లు ఎదురైనా కాంగ్రెస్ పార్టీకి బలమైన పోరాడే వృక్షం రాహుల్ గాంధీ అని అటు బీజేపీ కి ఇటు మోడీ కు పార్లమెంట్ లోపల బయట ఆడుకున్న ధీరుడు రాహుల్ గాంధీ అని అన్నారు. కోహెడ మండల కేంద్రంలోని NTR కాలని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మండల కాంగ్రెస్ నాయకులు కాపీలు, పెన్నులు, మిఠాయిలను పంపిణీ చేశారు. భావి భారత దేశ నిర్మాతలు నేటి విద్యార్థులని అందరూ కష్టపడి చదివి ఉన్నత స్థానాల్లో ఉండాలని మండల కాంగ్రెస్ నాయకులు విద్యార్థులకు సూచించారు.మనిషి జీవితం లో విద్య అనేది చాలా ముఖ్యం అని తద్వారా మన దేశం బాగుపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నోట్ బుక్స్ పంపిణీ

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, సిరిసిల్ల:** ఈ రోజు సిరిసిల్ల పట్టణంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నెహ్రూనగర్ లోని విద్యార్థులందరికీ స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నోట్ బుక్స్ పంపిణీ చేశారు .పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.గణేష్ గారి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో స్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కోమాకుల ఆంజనేయులు, శ్రీపతి కాశీరాం చేతుల మీదుగా పాఠశాలలోని 170 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి ఐదు నోట్ బుక్స్ చొప్పున పంపిణీ చేశారు .ఈ సందర్భంగా స్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో AAPC చైర్మన్ చిలుక అరుణ, ఉపాధ్యాయులు S.సునీత, వాసాల హరిప్రసాద్, దివ్య స్ఫూర్తి ఫౌండేషన్ సభ్యులు పొన్నంనవీన్, గుండెల్లి గోపి,మల్లేశం, నరేష్ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్ఫూర్తి ఫౌండేషన్ సేవలను ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కొనియాడారు.

# డీసీసీ కార్యాలయంలో రాహుల్ జన్మదిన వేడుకలు

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కరీంనగర్:** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ గారి జన్మదినాన్ని పురస్కరించుకొని నేడు కరీంనగర్ డిసిసి కార్యాలయంతో పాటు నగరంలోని పలుచోట్ల వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. మొదట డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మానకొండూరు శాసనసభ్యులు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్. కవ్వంపల్లి సత్యనారాయణ గారు హాజరై పిసిసి కార్యదర్శి వైద్యులు అంజన్ కుమార్ జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి తో కలిసి కేక్ కట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కవ్వంపల్లి సత్యనారాయణ గారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత, దేశ సమైక్యత కోసం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం 4000 కిలోమీటర్లు పైగా భారతదేశంలో కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు భారత్ జోడో పేరుతో పాదయాత్ర చేపట్టి ఈ దేశ ప్రజలకు అండగా నిలిచిన మహోన్నతమైన వ్యక్తి రాహుల్ గాంధీ గారికి ఆ భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని దేశంలోని అన్ని వర్గాల ప్రజల ఆశీస్సులతో త్వరలో ఆయన భారత ప్రధాని కావాలని కోరుకుంటున్నామని అన్నారు. మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ రాజీవ్ గాంధీ గార్ల ఆశయాలను అందిపుచ్చుకొని మతతత్వ శక్తులకు వ్యతిరేకంగా పోరాటం చేసి ఇండియా కూటమి 230కు పైగా సీట్లు సాధించి భారత రాజ్యాంగ వ్యవస్థను కాపాడటంలో సఫలీకృతుడైన రాహుల్ గాంధీ గారు నేటి తరం యువ రాజకీయ వేత్తలకు ఆదర్శప్రాయుడని ప్రశంసించారు. రాహుల్ గాంధీ గారి పుట్టినరోజు సందర్భంగా పార్టీ కార్యకర్తలు అభిమానులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని అన్నారు. అనంతరం ఇందిరా చౌక్ వద్ద నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి గారు హాజరై రాహుల్ గాంధీ పుట్టిన రోజు సందర్భంగా ఏర్పాటుచేసిన కేక్ కట్ చేసి కార్యకర్తలకు అభిమానులకు పంచడం జరిగింది. మాజీ కార్పొరేటర్ పడిశెట్టి భూమయ్య ఆధ్వర్యంలో కోతిరాంపూర్ లోని గిద్ద పెరుమాండ్ల దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి కర్ర సత్య ప్రసన్నా రెడ్డి గారితో పాటు పలువురు నాయకులు హాజరైనారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు వైద్యుల శ్రీదేవి అంజన్ కుమార్ ఆధ్వర్యంలో నగరంలోని సుభాష్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులకు నోటు బుక్స్ పంపిణీ చేయడం జరిగింది. మైత్రి కన్వెన్షన్ వద్ద 25వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు దీకొండ శేఖర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి గారు హాజరై కేక్ కట్ చేయడం జరిగింది. 18వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బాలబద్రి శోభారాణి శంకర్ గారి ఆధ్వర్యంలో రేకుర్తి అంబేద్కర్ చౌరస్తా వద్ద కేక్ కట్ చేయడం జరిగింది. సిటీ కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షులు హైమద్ అలీ ఆధ్వర్యంలో కరీముల్లా షా దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించడం



జరిగింది. ఈ కార్యక్రమానికి పీసీసీ కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్, సిటీ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.ఏ మోసీన్ తదితరులు హాజరైనారు.ఈ కార్యక్రమంలో నాయకులు చర్ల పద్మ, పులి ఆంజనేయులు గౌడ్ ,శ్రావణ నాయక్ ,కర్ర సత్య ప్రసన్న రెడ్డి, కొరివి అరుణ్ కుమార్, సిరాజు హుస్సేన్, వెన్నం రజిత, కుర్ర పోచయ్య, కల్వల రామచందర్, గోపు మల్లారెడ్డి, వంగల విద్యాసాగర్, నూనె గోపాల్ రెడ్డి, పోరండ్ల, రమేష్, నెల్లి నరేష్, మంద మహేష్, పొన్నం మధు, జీడి రమేష్, ఏం డి చాంద్, హస్తపురం తిరుమల, హసీనా, పర్వత మల్లేశం, మెతుకు కాంతయ్య, కుంభాల రాజకుమార్ ,పొలాస వాసు, మాదాసు శ్రీనివాస్, ఆసిఫ్, పరదాల లింగమూర్తి, తదితరులు పాల్గొన్నారు.



# జోడోయాత్రతో కాంగ్రెస్‌కు పూర్వవైభవం

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి:** మండల కేంద్రం బెజ్జంకి లో కాంగ్రెస్ మండల అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ 54 వ గ్రామపంచాయతీ కార్యాలయం ముందు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి మాట్లాడుతూ అఖిల భారతీయ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ హాత్ సే హాత్ జోడయాత్ర భారతదేశ వ్యాప్తంగా చేసి కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకొచ్చారని, కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ దేశ ప్రజల అభ్యున్నతికి పోరాడుతున్న ఈ దేశానికి కాబోయే బావి భారత ప్రధాని రాహుల్ గాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, మండల పార్టీ అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పులి కృష్ణ, చెప్యాల శ్రీనివాస్, అక్కరవేని పోచయ్య, చిలివేరు శ్రీనివాస్ రెడ్డి, ఏర్రల రాజు, పులి సంతోష్, రోడ్డ మల్లేశం, కొంకటీ రాములు,చెట్టి రాజు, బండి వేణు యాదవ్, కుంట హరిక్రిష్ణ , మానాల రవి , మెట్ట నాగరాజు , జెల్ల ప్రభాకర్, మహంకాళి బాబు, గాజె శ్రీనివాస్,, రంగోని రాజు, ధోనే శ్యామ్, అడుకని నరసింగరావు, ఇస్కిల్ల ఐలయ్య, కత్తి రమేష్, ఐలేని మహేందర్ రెడ్డి , పుర్మ నారాయణరెడ్డి, రావుల కిష్టయ్య, మచ్చ కుమార్, నవీన్, కర్రవుల సందీప్ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# రాజ్ కుమార్ సేవలు అభినందనీయం

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, సైదాపూర్:** సైదాపూర్ ఆకునూర్ ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయునిగా భక్తు రాజ్ కుమార్ చేసిన క్రీడా సేవలు అభినందనీయమని తెలంగాణ సిపిఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హన్మండ్ల భాస్కర్ అన్నారు. మండలంలోని ఆకునూర్ ఉన్నత పాఠశాలలో పిఈటీ గా పనిచేసి కేశవపట్నం ఉన్నత పాఠశాలలో పీడీగా ప్రమోషన్ పొందిన భక్తు రాజ్ కుమార్ ను బుధవారం ప్రధానోపాధ్యాయులు బొట్ల రామస్వామి తో కలిసి హన్మాండ్ల భాస్కర్ శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం హన్మండ్ల భాస్కర్ మాట్లాడుతూ విద్యార్థులను వాలీబాల్ లో రాష్ట్ర స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దడంలో రాజ్ కుమార్ అహర్నిశలు కృషి చేశారని కొనియాడారు. క్రీడలతోపాటు విద్యార్థులకు సాంఘిక శాస్త్రం గణిత శాస్త్రాలను కూడా బోధించి విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పారని అన్నారు. క్రీడలతోపాటు చదువు నేర్పించి విద్యార్థుల మనసులో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. ఒకప్పుడు ఆకునూరులో వాలీబాల్ ఆట అంటే తెలియని స్థితి నుండి వాలీబాల్ వేసవికాలం శిక్షణ శిబిరాలను నిర్వహించి విద్యార్థులను రాష్ట్రస్థాయి క్రీడాకారులుగా ఎదుగుటకు దోహదపడ్డారని అన్నారు. గత సంవత్సరం ఎస్ జి ఎఫ్ వాలీబాల్ ఉమ్మడి జిల్లా స్థాయి టౌర్నమెంటును మారుమూల ప్రాంతమైన ఆకునూరులో నిర్వహించి విద్యార్థుల్లో క్రీడా



స్ఫూర్తిని నింపారని అన్నారు. క్రమశిక్షణతో విద్య అయిన క్రీడల్లో అయినా రాణిస్తారని ఆ దిశగా విద్యార్థుల్లో క్రమశిక్షణ స్ఫూర్తికి కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బొట్ల రామస్వామి ఉపాధ్యాయులుశాంత కుమార్ సింగ్ బైరి సుధాకర్ గూడూరి రవీందర్ రెడ్డి గోదారి సమ్మయ్య హరియ నాయక్ భక్తు రాజకుమార్ పోగుల విజయ్ కుమార్ రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే ఉద్యోగులకు ప్రత్యేక వైద్యశిబిరం

## ఎంప్లాయిస్ నుంచి విశేష స్పందన



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, జమ్మికుంట:** జమ్మికుంట రైల్వే స్టేషన్ లో డివిజనల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎన్.హరి బాబు ఆధ్వర్యంలో రైల్వే ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులకు బుధవారం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి విశేష స్పందన లభించింది. క్యాంపునకు హాజరైన వారికి ప్రత్యేక వైద్య పరీక్షలు డయాబెటిస్, గుండె పరీక్షలు ఈసీజీ, ఇలాంటి పరీక్షలు నిర్వహించి వాటికి సంబంధించిన మందులు పంపిణీ చేశారు. డివిజనల్ మెడికల్ ఆఫీసర్ హరిబాబుతో పాటు ఫార్మసిస్ట్ సిహెచ్ తిరుపతి, నర్సింగ్ స్టాఫ్ గాయత్రి ,రేణుక ల్యాబ్ సూపరింటెండెంట్ గోపీనాథ్, రాజు ప్రసాద్, జీ రుపావతి తో కూడిన వైద్య బృంద సభ్యులు ఉద్యోగులకు మెడిసిన్స్ అందజేశారు. కార్యక్రమంలో ఎండి ఖాదర్ ఖాన్, వెంకటస్వామి, మొయినుద్దీన్, ఎస్ రాజయ్య, బి సమ్మయ్య, డి సారంగపాణి, మొగిలి, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

TELANGANA CAPITAL
CINEMA



## సాంప్రదాయ లుక్‌లో శ్రియ

దక్షిణ భారత చలనచిత్ర పరిశ్రమలో తన అబ్బురపరిచే ఉనికికి పేరుగాంచిన శ్రియా శరణ్. తరచూ తన సొగసైన ఫ్యాషన్ ఎంపికలతో తన అభిమానులను మంత్రముగ్ధులను చేస్తుంది. ఇటీవల, ఆమె అద్భుతమైన సాంప్రదాయ దుస్తులలో ఫోటోలను షేర్ చేసింది. ఇవి ఆన్‌లైన్‌లో చాలా సంచలనం సృష్టిస్తున్నాయి. తన తాజా ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌లో, శ్రియా శరణ్ మ్యాచింగ్ బ్లౌజ్‌తో జత చేసిన అద్భుతంగా ఎంబ్రాయిడరీ చేసిన క్రీమ్ చీరలో కలకాలం అందాన్ని ప్రసరిస్తుంది. ఆమె సమిష్టి యొక్క క్లిష్టమైన బంగారు ఎంబ్రాయిడరీ ఆమె ఉపకరణాల ఎంపిక ద్వారా అందంగా పూరించబడింది. ఆకుపచ్చ మరియు తెలుపు రాయితో పొదిగిన హారము, సరిపోలే చెవిపోగులు మరియు అలంకరించబడిన మాంగ్ టిక్కాతో సహా ఆమె తన అందమైన ఆభరణాలతో అలంకరించుకుంది.